


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
ఫిబ్రవరి 24, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## జనసేన శాసనసభాపక్ష సమావేశం నిర్వహించిన పవన్ కల్యాణ్

రేపటి నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

సభలో అనుసరించాల్సిన విధివిధానాలపై పవన్ సమావేశం

హాజరైన జనసేన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు



రేపటి నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో, పవన్ కల్యాణ్ అధ్యక్షతన జనసేన పార్టీ శాసన సభాపక్ష సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన విధి విధానాలు, పార్టీ విధానాన్ని జనసేన ఎమ్మెల్యేలకు పవన్ వివరించారు. ఈ సమావేశంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. జనసేన శాసనసభాపక్ష సమావేశంలో మంత్రి నాదెండ్ల స్వాగతోపన్యాసం చేశారు. సీనియర్ ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, మండలి బుద్ధ ప్రసాద్, మంత్రి దుర్గేష్ చట్ట సభల్లో తమ అనుభవాలు పంచుకున్నారు




ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం..

# ఇంకా బయటపడని 8 మంది

నిన్న ఎస్ఎల్బీసీ టన్నెల్ లో 14వ కి.మీ వద్ద ప్రమాదం

కూలిన టన్నెల్ పైకప్పు... చిక్కుకుపోయిన 8 మంది

ముమ్మరంగా సహాయక చర్యలు... అయినా కనిపించని పురోగతి

ఆ ఎనిమిది ఇంకా సజీవంగానే ఉన్నారా? అంటూ సందేహాలు

## యాదాద్రిలో స్వర్ణ విమాన గోపురం ఆవిష్కరించిన సీఎం రేవంత్

మహాపూర్ణాహుతిలో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు




## ప్రశాంతంగా గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష: ఏపీపీఎస్సీ

నేడు ఏపీలో గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష

పరీక్ష వాయిదా వేయాలంటూ కొన్ని రోజులుగా అభ్యర్థుల ఆందోళనలు

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వల్ల వాయిదా వేయలేమని నిన్న ఏపీపీఎస్సీ స్పష్టీకరణ



ఏపీలో నేడు గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష నిర్వహించారు. రోస్టర్ విధానంలో మార్పులు చేయాలంటూ అభ్యర్థులు గత కొన్ని రోజులుగా ఆందోళనలు చేపడుతున్నప్పటికీ, ఏపీపీఎస్సీ ఈ పరీక్ష నిర్వహించింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఈ దశలో పరీక్ష వాయిదా వేయలేమని నిన్ననే స్పష్టం చేసింది. కాగా, నేడు పరీక్ష నిర్వహణపై ఏపీపీఎస్సీ స్పందించింది. రాష్ట్రంలో గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని వెల్లడించింది. మెయిన్స్ కు 92,250 మంది అర్హత సాధిస్తే... వారిలో 86,459 మంది హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకున్నారని తెలిపింది. హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకున్న వారిలో 92 శాతం మంది హాజరయ్యారని ఏపీపీఎస్సీ వివరించింది.




## కోహ్లీ 100 నాటౌట్.... పాక్ పై భారత్ చిరస్మరణీయ విజయం

ఐసీసీ ఈవెంట్లలో పాక్ పై ఆధిపత్యాన్ని నిలుపుకున్న భారత్

ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్ లో ఘనవిజయం

6 వికెట్ల తేడాతో పాక్‌ను ఓడించిన టీమిండియా

రాణించిన శ్రేయాస్, గిల్

## బానిస మనస్తత్వాలు

కుంభమేళా విమర్శకులపై మోదీ ఫైర్

విదేశీ మద్దతు ఉన్నవాళ్లు మన నమ్మకాలను తప్పుబడుతున్నారు: మోదీ

కుంభమేళా ఐక్యతా చిహ్నంగా భావితరాలకు స్ఫూర్తినిస్తుందని వెల్లడి



# రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

అధికారులతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమీక్ష

రేపు ఉదయం 9.30 గంటలకు ఎమ్మెల్యేలందరూ సభకు రావాలన్న స్పీకర్ అయ్యన్న

ఎమ్మెల్యేల పీఏలకు పాస్ లు ఉండవని వెల్లడి



# విద్యార్థులను మొబైల్‌కు దూరంగా ఉంచండి

## కిడ్నీ స్పెషలిస్ట్ డా. రాధాకృష్ణ పాటిల్

## ఘనంగా లార్డ్స్ రిథమ్ 2025 ఉత్సవ్









బాలాపూర్, వార్త మిర్రర్ : లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆర్ ఎన్ రెడ్డి నగర్ లో ఉన్న శ్రీ విద్యా వాణి హై స్కూల్ లో రిథమ్ 2025 వార్షికోత్సవాన్ని లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యం చైర్మన్ సిద్ధల బీరప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి ప్రముఖ కిడ్నీ స్పెషలిస్ట్ డాక్టర్ రాధాకృష్ణ పాటిల్ హాజరయ్యారు. సమాజంలో విద్యార్థిని విద్యార్థులు చాలా, దగ్గరగా ప్రతి ఒక్క విషయాన్ని పరిశీలిస్తున్నారని తెలియజేస్తూ నాటి తరానికి, నేటి తరానికి కావాల్సిన ఒకే ఒక వ్యత్యాసం ఏమిటంటే మొబైల్ ఫోన్ నుండి దూరం ఉంచి పిల్లల్ని పెంచాలని తల్లిదండ్రులకు సూచించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేషన్ తాజా మాజీ కార్పొరేటర్లు కీసర గోవర్ధన్ రెడ్డి ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ , దోమలపల్లి రాజకుమార్ , ఉయ్యాల నవీన్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ లార్డ్స్ విద్యాసంస్థ 20 సంవత్సరాలు మా కనుల ముందే కొనసాగుతూ ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులకు చదువు నేర్పి ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి లార్డ్స్ ఓ మెట్టుగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లార్డ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్ధాల బీరప్ప మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో విద్యార్థి భవిష్యత్తును ఎంతో ముందుకు తీసుకొని వెళ్లడంలో సఫలీకృతం అవ్వడానికి కారణభూతుల్లాగా ఆ దేవుడు మాకు అవకాశం ఇచ్చాడని తెలియజేస్తూ, ఇ క్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ లార్డ్ స్కూల్లో విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించే విషయాల్లో ముందు ఉంటామని తెలియజేశారు. అదేవిధంగా లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్స్ శ్రీలత మాట్లాడుతూ విద్య అనేది నిరంతరమై ప్రక్రియ అని తెలియజేస్తూ మా దగ్గర ఉన్న ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థుల్లా కష్టపడుతూ విద్యార్థులతో మమేకమై విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడంలో సఫలీకృతులు అవుతున్నారని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డిన్ సతీష్ కుమార్ , ఆర్ ఎన్ రెడ్డి నగర్ బ్రాంచ్ ప్రిన్సిపల్ కిషన్ రావు మరియు ఇంచార్జ్ చంద్రకళ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున జయప్రదం చేశారు.

# సొంత ఖర్చులతో వంట పాత్రలను అందజేసిన మాజీ కార్పొరేటర్








బాలాపూర్, వార్త మిర్రర్ : మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16 వ వార్డు డివిజన్ పాశ్ కాలనీ లోని అంగన్వాడీ కేంద్రానికి 16వ వార్డు డివిజన్ తాజా మాజీ కార్పొ రేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ విచ్చేసి మధ్యాహ్నం భోజనం వంట చేసు కోవడానికి కావలసిన పాత్రలను తన సొంత ఖర్చులతో అందజేశారు. అదే విధంగా దీనదయాల్ నగర్ మండల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంట చేయడానికి కావలసిన వంట పాత్రలను తన సొంత ఖర్చులతో ఇవ్వడం అందజేశారు . ఈసందర్భంగా ఉదార స్వభావంతో వంట పాత్రలను సమకూర్చిన మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ని అంగన్వాడీ కేంద్రం, మండల పాఠశాల సిబ్బంది శాలువాలతో సన్మానించి అభినందించారు. కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి టెంపుల్ మాజీ డైరెక్టర్ మేకల యాదగిరి , దీనదయాల్ నగర్ మండల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల , ఉపాధ్యాయులు శశికళ , శ్రీమతి వింధ్య, పాశ్ కాలని అంగన్వాడి కేంద్రం ఉపాధ్యాయురాలు రూప ఆయాలు మంజుల, పార్వతి, స్థానిక మహిళలు చిన్నారులు , విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

**లక్ష్యాలను ఛేదించడానికి స్ఫూర్తిదాయకం శ్రీ చైతన్య విద్యాసంస్థలు**

**శ్రీ చైతన్య చౌటుప్పల్ వార్షికోత్సవ సంబరాలలో వక్తలు.**







వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 23 : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ చైతన్య పాఠశాల లో ఒకటవ వార్షికోత్సవ సంబరాలు శనివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ మండలం ఎంఈఓ శ్రీ ఈ గురువారావు శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం టి. సతీష్ రీజనల్ ఇంచార్జ్ ఎం.వెంకట్ రెడ్డి రీజినల్ ఇంచార్జ్ ఎన్. రవీందర్ రెడ్డి దిల్సుక్నగర్ జోన్ హై స్కూల్ జోనల్ కోఆర్డినేటర్ ఏ.రఘువంశీ దిల్సుక్నగర్ జోన్ ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ శ్రీమతి పి .కామేశ్వరి పాల్గొన్నారు. వేడుకలను పురస్కరించుకొని ఎంఈఓ ఈ గురువారావు మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థలు నూతన విద్యా విధానాలను అనుసరిస్తూ విద్యార్థులు మంచి విద్యను నేర్చుకోవడానికి భవిష్యత్తులో వారి లక్ష్యాలను నెరవేర్చుకోవడానికి తగిన విధమైన ప్రణాళికలను రూపొందిస్తూ ఎప్పటికప్పుడు ప్రతి విద్యార్థి ఉత్తమ విద్యార్థిగా తీర్చిదిద్దే దిశలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు పనిచేస్తున్నట్లు తెలిపారు. ఏటీఎం టి సతీష్ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యాసంస్థలు భావితరాల సైంటిస్టులకు ఇంజనీర్లకు డాక్టర్లకు మేధావులకు బాటలు వేసిన విద్యాసంస్థ అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు 100% హాజరైన విద్యార్థులకు బహుమతులను బహుకరించారు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి అంగరంగ వైభవంగా జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు కార్యక్రమం నిర్వహించిన చౌటుప్పల్ శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి శ్వేత బాన్స్, డీన్ దుర్గాప్రసాద్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గోపీచంద్, ప్రైమరీ ఇంచార్జ్ పరమేశ్వరి,అధ్యాపక బృందం పాల్గొని దిగ్విజయంగా మొదటి వార్షికోత్సవాన్ని నిర్వహించారు..



## యాదగిరిగుట్టలో సీఎం రేవంత్ రెడ్డి దంపతుల పూజలు.. స్వర్ణ విమాన గోపురం ప్రారంభం



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి గణేష్ సాగర్ :యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దివ్య విమాన స్వర్ణ గోపుర ఆవిష్కరణకు సంబంధించి, పంచ కుండాత్మక మహా కుంభాభిషేక సహస్రోక్షణం, మహోత్సవాలు వైభవోపేతవంగా నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి సతీసమేతంగా గుట్టకు హాజరై మహాపురాహుతిలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పంచతుల బంగారు విమాన గోపురాన్ని ఆవిష్కరించారు సీఎం రేవంత్ రెడ్డి. ఉదయం ప్రత్యేక హెలికాప్టర్ లో యాదగిరిగుట్టకు వెళ్లిన సీఎం మొదటగా గుట్ట పైన ఉన్న యాగశాలకు చేరుకున్నారు. ఆలయ ఈవో అధికారులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ఆలయ పరిసరాలు. అభివృద్ధి పనులు పర్యవేక్షించి. వివరాలు అడిగి తెలుసుకున్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయం పై ఏర్పాటు చేస్తున్న స్వర్ణ విమాన గోపురం దేశంలోనే అతి ఎత్తైన ఏకైక స్వర్ణ విమాన గోపురం. దాదాపు 68 కిలోల బంగారంతో స్వర్ణం తాపడం చేశారు. స్వర్ణ విమాన గోపురం ప్రారంభోత్సవంలో సీఎంతో పాటు సిఎస్ శాంతకుమారి. ప్రభుత్వ విప్పు బిర్ల ఐలయ్య. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు





## కీసర జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్‌లో ఘనంగా సంస్కృతిక కార్యక్రమాలు

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న మద్దిలేటి-గుర్రం వెంకటేశ్వర్లు**

కీసర వార్త మిర్రర్ ప్రతినిధి : కీసర జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ స్కూల్ మరియు కాలేజ్ యానివర్సరీ డే ఫంక్షన్ లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం జె పి హెడ్ ఆఫీస్ జాయింట్ సెక్రెట రీ మద్దిలేటి, పూర్వ ఎంఈఓ, మోటివేషన్ స్పీకర్ గుర్రం వెంకటేశ్వర్లు, స్పెషల్ ఆఫీసర్ రాములు పాల్గొన్నారు, యానివర్సరీ డే ఫంక్షన్ లో పాఠశాల, కళాశాల విద్యార్థులు పాల్గొని సంస్కృత కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఎం జె పి హెడ్ ఆఫీస్ జాయి ంట్ సెక్రెటరీ ఎం. మద్దిలేటి మాట్లాడుతూ విద్యార్థులు చదువు మాత్రమే కాకుండా ప్రవర్తన, నడవడిక, సమాజం పట్ల బాధ్యత, తల్లిదండ్రుల పట్ల గౌరవం, విద్య బోధించే ఉపాధ్యాయుల పైన గౌరవం, తోటి విద్యార్థుల పట్ల స్నేహం సహాయ సహకారాల వంటి గుణాలను పెంపొందించుకోవాలన్నారు, పూర్వ ఎంఈఓ మోటివేషన్ స్పీకర్ గుర్రం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ఫంక్షన్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేము కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఈ స్థాయిలో ఉన్నామని తెలిపారు, విద్యార్థులు బాధ్యతగా చదివితేనే ఉజ్వల భవిష్యత్తు కనిపిస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో 70 మంది ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు 1700 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## మిర్యాలగూడ బైపాస్ పై తెల్లవారుజామున ట్రాక్టర్ ఢీకొన్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు మహిళ మృతి, ఒకరి పరిస్థితి ఆందోళనకరం




మిర్యాలగూడ ఫిబ్రవరి 23:- ( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం, వాటర్ ట్యాంక్ తండాకు చెందిన నునావత్ సైదా వ్యవసాయ కూలీ, ట్రాక్టర్ డ్రైవర్ అతని జాన్డీర్ ట్రాక్టర్ ట్రాలీలో భార్య మృతురాలు నునావత్ సునీతను వాటర్ ట్యాంకుతండాలో ఎక్కించుకొని సూర్యాపేట జిల్లా జటావత్ తండలో బొడ్రాయి పండుగ సందర్భంగా బంధువుల ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలో మిర్యాలగూడ పట్టణం నార్కట్ పల్లి- అద్దంకి స్టేట్ హైవే-2 బై పాస్ లో ఆదివారం తెల్లవారుజామున సుమారు 3.40 గంటలకు మద్రాస్ ఫిల్టర్ కాఫీ సమీపంలోని మన్నెం రామకృష్ణారెడ్డి ఖాళీ ప్లాట్ వద్దకు వచ్చేసరికి, అదే దిశలో వెనుక నుండి అద్దంకి వైపు వస్తున్న వేగ ట్రావెల్ బస్సు డ్రైవర్ కూరకుల రెడ్డి శేఖర్ బుచ్చిరెడ్డిపాలెం గ్రామం మండల్ తన బస్సును అతివేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడుపుకుంటూ వచ్చి ముందు వెళ్తున్న ట్రాక్టర్ ను ఢీ కొట్టగా ట్రాక్టర్ ట్రాలీ పల్టీ కొట్టి ట్రాలీలో కూర్చున్న మృతురాలు నూనవత్ సునీత తల పగిలి, చాతి రిబ్స్ కాళ్లకు తీవ్ర గాయాలై ఎముకలు విరిగి అక్కడికక్కడే చనిపోయింది. ట్రాక్టర్ నడుపుతున్న నూనవత్ సైదా తలకు తీవ్రమైన దెబ్బ తగిలి కోమాలోకి వెళ్ళాడు. బస్సులోని ప్యాసిజర్స్ గ్రిద్దలూరు శివరామకృష్ణ రెండు కాళ్లకు తీవ్రగాయాలయ్యాయి. తోటపల్లి నాగచరిత్ కు ముక్కు, కుడి మోకాలుపై భాగంలో గాయమైంది. ఇంకా బస్సులోని కొంతమందికి గాయాలయ్యాయి. మృతురాలు కూతురు నునావత్ నాగలక్ష్మి ధరఖాస్తు ఇవ్వగా సెక్షన్ కింద 106(1), 125(ఎ) బిఎన్ఎస్ లో కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.



## రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ నియామకం పట్ల హర్షనీయం

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి


కాప్రా,వార్త మిర్రర్,ఫిబ్రవరి 23:మూడు దశాబ్దాల కాలంగా ఉస్మానియా యూనివర్సిటీలో ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు బోధించిన ప్రొఫెసర్ వెంకట బసవరావు కర్నూల్ లోని రాయలసీమ యూనివర్సిటీకి వైస్ ఛాన్స్ లర్ గా నియామకం కావడం పట్ల ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.కాప్రా సర్కిల్ మీర్పేట్ హౌసింగ్ బోర్డు పరిధిలోని తిరుమల నగర్ లోని ఆయన నివాసంలో ఆదివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రొఫెసర్ బసవరావును ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను సారథ్యం వహించే ఉప్పల్ నియోజకవర్గంలో నివాసముండే ప్రొఫెసర్ బసవరావు రాయలసీమ యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్ బాధ్యతలు నిర్వహించడం తనకెంతో గర్వంగా ఉందన్నారు. మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్,మాజీ కార్పొరేటర్ లు జెర్రిపోతుల ప్రభుదాస్,గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని కాలనీల అభివృద్ధిలో ప్రొఫెసర్ బసవరావు సూచనలు సలహాలతో ముందుకు వెళ్లే వారమని గుర్తు చేసుకున్నారు.తిరుమల నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు వైస్ ఛాన్సలర్ బసవరావును శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి,అసిస్టెంట్ ప్రొఫెసర్ భాస్కర్, తిరుమలానగర్ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మల్లేష్,అమర్,శేఖర్,వేణు తదితరులు పాల్గొన్నారు.



## జగదీశ్వర్ గౌడ్ కు అభినందనల వెల్లువ

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :

గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎనికైనా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ని మియాపూర్ 108 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తాండ్ర రాంచందర్ గౌడ్, ఉపేందర్ రెడ్డి, స్టాలిన్ నగర్ కి చెందిన శంకర్ గౌడ్ లు శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. విలువలతో కూడిన రాజకీయ నాయకుల లో జగదీశ్వర్ గౌడ్ సాటి లేరు నిస్వార్థ ప్రజా సేవ చేస్తున్న ఆయన సేవలను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం అభినందించదగిన విషయం అని ఈ సందర్భంగా తెలిపారు.



## కల్వకుర్తి మటన్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

### - మటన్ దుకాణాలను తనిఖీలు నిర్వహించిన వెటర్నరీ డాక్టర్ నాగరాజు

కల్వకుర్తి ఫిబ్రవరి వార్త మిర్రర్ ప్రతినిధి:– కల్వకుర్తి పట్టణంలోని మటన్ మార్కెట్ లో మహబూబ్ నగర్ చౌరస్తాలో నిర్వహిస్తున్న మటన్ షాపులపై ఆదివారం వెటర్నరీ డాక్టర్ నాగరాజు తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా పలు మటన్ షాపులలో మాంసాన్ని పరిశీలించారు. మహబూబ్ నగర్ చౌరస్తాలో మటన్ విక్రయిస్తున్న రమేష్,నిరంజన్ లు గొర్రె మాంసానికి బదులు గొర్రె పొట్టేలు మాంసం అని ప్రజలను మోసం చేస్తూ మాంసాన్ని విక్రయిస్తున్నాడని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. శుభ్రమైన మాంసం అని ముద్ర వేసిన తర్వాతే ప్రజలకు విక్రయించాలని అన్నారు. కబేళాల్లో కోసిన మేకలు గొర్రెల మాంసాన్ని వాటిని దుకాణాల్లో విక్రయించాలి అని తెలిపారు.మాంసం దుకాణాల్లో పరిశుభ్రత పాటించాలని,వ్యర్థాలను దూరంగా పారబోయాలని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న రెండు షాపులకు నోటీసులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు.



## ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం

### - మున్సిపల్ మాజి చైర్మన్.. ఎడ్మ సత్యం

కల్వకుర్తి ఫిబ్రవరి వార్త మిర్రర్ ప్రతినిధి:– కల్వకుర్తి మున్సిపల్ పరిధిలోని పాత బస్తీలో నివాసం ఉంటున్న మహ్మద్ ఆలిం అనారోగ్యం బారిన పడిన విషయం తెలిసి కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం కుటుంబ సభ్యులను మనో ధైర్యం కల్పించి ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎడ్మ సత్యం వారి కుటుంబానికి రూ “10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. భవిష్యత్తులో కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని అధైర్యపడవద్దని భరోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎడ్మ వెంట పి ఎ సి ఎస్ చైర్మన్ జనార్ధన్ రెడ్డి, %శ్రీ%మాజీ చైర్మన్ శ్రీశైలం,కార్మిక నాయకులు సూర్య ప్రకాశ్, వైస్ చైర్మన్ షాహెద్, నాయకులు పప్పు భాయ్, అఫ్సర్, బలరాం ఖాదర్, హాజీ, సూరి, భగత్ సింగ్, కరోన టీం ఖాదర్, పడకంటి శివ,జాగిర్, శివరాం తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం గాడ్గే బాబా జయంతిని సఫాయి కర్మచారి దివాస్గా ప్రకటించాలి ? డాక్టర్ రాజా

### స్వచ్ఛ భారత్ పితామహుడిగా ప్రకటించాలి ? విజయ్ కుమార్



హైదరాబాద్, ఫిబ్రవరి 23(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్): హైదరాబాద్ నల్లకుంట శతాబ్ది భవనంలో కీఎశేఎడా.స్వామి అల్వాల్ అపరజిత్ కూతురు రాజ్ కుమారి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా బిఎస్పీ రాష్ట్ర నాయకులు విజయ్ కుమార్,డాక్టర్ రాజా సార్ , డాక్టర్ చంద్రశేఖర్ ,శివసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఎ.సుదర్శన్ , యూత్ అధ్యక్షులు గౌటె గణేష్ హాజరయ్యారు. ఆదివారం సంత్ గాడ్గే బాబా 149వ జయంతి సందర్భంగా సంత్ గాడ్గే బాబా మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు మరియు కుల సంఘాల నాయకులు. విజయ్ కుమార్ సార్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన వారు సంఘ సంస్కర్తగా, గ్రామాల్లో శుభ్రత, తోటి వారికి సాయపడే లక్షణం, కుల నిర్మూలన,అంటరానితనం నిర్మూలన,ఆధ్యాత్మిక చైతన్యం, సేవా వంటి వాటిని ప్రచారం చేస్తూ అనేక పాఠశాలలు, మహారాష్ట్ర యూనివర్సిటీ కూడా స్థాపించడం జరిగింది.గాంధీజీ కంటే 15 సంవత్సరాల ముందే “స్వచ్ఛభారత్”ను కనిపెట్టి ఆచరించిన మహనీయుడు. కావున స్వచ్ఛ భారత్ పితామహుడిగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. డాక్టర్ రాజా సార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తన “గురువు”గా బాబా ని ప్రకటించుకోవడం జరిగింది. అలాంటి గొప్ప వ్యక్తిత్వం కలిగిన సంత్ గాడ్గే బాబా సేవలు ప్రభుత్వం గుర్తించి జయంతిని అధికారికంగా నిర్వహించాలని, ఫిబ్రవరి 23ను “సఫాయి కర్మచారి దివాస్గా” ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్,రజక అభివృద్ధి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపల్లి రాజశేఖర్, రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ టి.గాంధీ , గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ యం.నర్సిములు, టీఆర్ఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మాచెర్ల అర్జున్, జిల్లా వర్కింగ్ సెక్రటరీ సి.బాలకృష్ణ,నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్లనర్వ శ్రీశైలం, జిల్లా నాయకులు బస్వరాజుల బాలనర్సయ్య, రాజేష్, చందు, అభిషేక్,బి.ఈశ్వర్,సాయి,శివ ఎ.సాయి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో అగ్రకులాల నోట్లను తిరస్కరించి..ఓట్లను బీసీలకు వేయండి

**రాష్ట్రంలో రెడ్ల పాలన పోవాలంటే..ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలను గెలుపించాలి**

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ గెలుపు..రాష్ట్ర రాజకీయాలకు మలుపు**

**బీసీ ఎమ్మెల్సీని గెలిపించి..అగ్రకుల ఉపాధ్యాయ సంఘాలకు ఎన్నికల్లో గుణపాఠం నేర్పాలి**

**ఐదు శాతం ఉన్న రెడ్లు..ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలా గెలుస్తారు**

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలు గెలిస్తే 2028లో..బీసీ సీఎం ఖాయం**

**ఈ ఎన్నికలు బడుగుల ఆత్మగౌరవానికి..బలిసినోళ్ళ ఆధిపత్యానికి మధ్య జరుగుతున్న పోరు**

**బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్**



హన్మకొండ, ఫిబ్రవరి 23(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్):ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థి సంఘం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ ను బీసీలంతా ఏకమై భారీ మెజార్టీతో గెలిపించాలని, బీసీలను గెలిపించడం ద్వారా రాష్ట్రంలో బీసీల రాజకీయ శకం ప్రారంభమవుతుందని, రాష్ట్ర రాజకీయాలను రేపటి భవిష్యత్ లో బీసీలే శాసించనున్నారని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వండకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. ఆదివారం హన్మకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల్లో పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థి సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ ను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలంతా సంఘటితమై గెలిపిస్తే రాష్ట్ర రాజకీయాలలో రెడ్ల రాజకీయాలకు అడ్డుకట్ట వేసి, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి బీసీ సీఎం కావడం ఖాయమన్నారు. నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 26 వేల ఓట్లు ఉంటే కేవలం 2000 ఓట్లు మాత్రమే రెడ్డి సామాజిక వర్గానికి ఉన్నాయని, మిగతా 24 వేల ఓట్లు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఓట్లే ఉన్నాయని, ఎన్నికలు ఐదు శాతం కూడా లేని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు నలుగురు అభ్యర్థులు నిలబడితే 90 శాతం బహుజనులలో బీసీలు ఇద్దరే పోటీలో ఉన్నారని, దీనితో బీసీల ఓటు బీసీలు వేసుకున్న 100% విజయం సాధించుతారని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు. అల్ ఇండియా బీసీ జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 5% శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి అన్ని ఉపాధ్యాయ సంఘాలు గెలుపు గుర్రాల పేరుతో రెడ్లకు బి ఫామ్ లు ఇచ్చాయని, బీసీలకు మాత్రం టికెట్లు నిరాకరించి బహుజనులను అవమానించారని, అందుకే ఈ ఎన్నికలలో నల్గొండ, వరంగల్, ఖమ్మం నియోజక వర్గంలో ఓటును ఆయుధంగా చేసుకుని రెడ్ల పాలనకు బహుజనులంతా ఏకమై వారికి చరమగీతం పాడాలంటే ప్రస్తుతం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీల ఓటు బీసీలకే వేయాలని ఆయన పిలుపునిచ్చారు. గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్ మాట్లాడుతూ అగ్రకుల అభ్యర్థుల నోట్లను ఉపాధ్యాయ సమాజం తిరస్కరించి బీసీ అభ్యర్థులకు ఓట్లు వేయాలని తద్వారా బీసీల రాజకీయ అధికారానికి పునాదులు పడి 2028లో తెలంగాణ రాష్ట్రంలో బీసీ రాజ్యం సిద్ధిస్తుందన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర చట్ట సభలలో 5% శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి 43 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, 17 మంది పార్లమెంట్ సభ్యులలో 10 ఎంపీలు ఉన్నారని, మళ్లీ తెలంగాణలో రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన అభ్యర్థులను గెలిపించడం ద్వారా బీసీలు తమకు తామే రాజకీయ సమాధి చేసుకుంటారనే విషయాన్ని బీసీలు గ్రహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గం నుండి ఉపాధ్యాయ అభ్యర్థిగా బరిలో ఉన్న సుందర్ రాజ్ యాదవ్ గెలుపు ఇప్పటికే ఖాయమైందని, ఇక మెజార్టీనే మిగిలి ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలలో బీసీల రాజకీయ చైతన్యాన్ని, ఐక్యతను చూపెట్టి బీసీల తడాఖాను చూపించాలని ఆయన పిలుపునిచ్చారు. బిసిల గెలుపుతో రాష్ట్ర రాజకీయాల చిత్రపటమే మారిపోనుందని, బీసీల గెలుపు రాజకీయాలకు మలుపు అన్నారు. బీసీలు గెలువడం ద్వారా బీసీల ఆత్మగౌరవం పెరుగుతుందన్నారు. బీసీలలోని ప్రతి ఒక్క వ్యక్తి తాము గెలిచినట్లుగా భావించి అఖండ మెజార్టీతో బీసీ అభ్యర్థులను గెలిపించి ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీల వాదాన్ని నిలబెట్టాలని ఆయన బీసీలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రెడ్ల పాలనకు చరమగీతం పాడాలంటే ఈ ఎమ్మెల్సీ ఎన్నికలే బీసీలు వేదికగా చేసుకోవాలని, ఈ ఎన్నికలలో అగ్రకులాలకు బీసీలు తమ ఓట్లు నిరాకరించడం ద్వారా వారిని ఓడించి, బీసీలను గెలుపించి బీసీలు రాజకీయ అధికారం కైవసం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి, మేరు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్ల సంపత్ కుమార్ మేరు, బీసీ సంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎదునూరి రాజమౌళి, ముదురాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు డా. చందా మల్లయ్య, కుమ్మరి సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు కందికొండ వేణుగోపాల్, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనగాని శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వేముల మహేందర్, బీసీ విద్యార్థి సంఘం కేయు ఇంచార్జి అరేగంటి నాగరాజు, బీసీ యువజన సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఏరుకొండ పవన్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు డా. ఓడితల రాము, పంజాల మధు, పులి మోహన్, భీమన్నా, గణేష్, వినోద్ పాల్గొన్నారు.



## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### - మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు

కల్వకుర్తి ఫిబ్రవరి వార్త మిర్రర్ ప్రతినిధి:– రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని,ప్రతి రైతుకు సంక్షేమ పథకాలను అందించి రైతులకు మేలు కల్పించాలనే ఉద్దేశ్యం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన రాయితీ పథకాలలో భాగంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారం తో మంజూరైనా స్పింకర్ సెట్లను ఆరు మంది రైతులకు మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ రవిగౌడ్, వైస్ చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి, గ్రామ %ంఎ% సెల్ అధ్యక్షుడు మహేందర్, కుర్వసంగం అధ్యక్షుడు చిక్కొండ బీరయ్య,బాల్ జంగయ్య, సుల్తాన్ ,ఫిన్లోటక్స్ కంపెనీ శ్రీధర్ రెడ్డి, భాస్కర్,మహేష్, బాలస్వామి,రామకృష్ణ రైతులు భగవంత్, గోపాల్ గౌడ్, సుజాతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## జోనల్ లెవెల్ స్పోర్ట్ లో ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించిన శ్రీ చైతన్య విద్యార్థులు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శ్రీచైతన్య నల్లగండ్ల విద్యార్థులు చదువులోనే కాదు అన్ని రంగాల్లోనూ మందుంటారనీ మరోసారి నిరూపించారాని శ్రీచైతన్య నల్లగండ్ల బ్రాంచ్ ప్రిన్సిపాల్ యూ వాణి అన్నారు. పాఠశాల్యాజమాన్యం స్వ ర్గీ య బి. యస్. రావు మెమోరియల్స్పోర్ట్స్ మీట్ లో భాగంగా జోన్ లెవెల్ స్పోర్ట్స్ కాంపటీషన్ ను నిర్వహించారు. ఈ కాంపటీషన్ లో నల్లగండ్ల విద్యార్థులు బ్యాట్ మెంటన్, త్రో బాల్, షార్ట్ పుట్, రన్నింగ్, బాల్ డ్రేగింగ్, బాల్ బ్యాలెన్సింగ్ మొదలెట్కన 14 క్రీడల్లో ఘన విజయం సాధంచి ఓవరాల్ ఛంపయన్ షిప్ ను కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం. శివరామకృష్ణ, ఆర్ ఐ. అనిత, జోన్ల్ స్పోర్ట్స్ రోసార్స్ పర్సన్ రాజశేఖర్, స్పోర్ట్స్ ఇంచార్జి మధు. ప్రిన్సిపల్ యు. వాణి, ప్రైమరీ ఇన్చార్డ్ అమల, స్పోర్ట్స్ టీచర్స్ సుబుద్ధి, సంతోష్ లు పాల్గొన్నారు. మెరుగైన ఆటతీరును ప్రదర్శించిన విద్యార్థులు పలువురు చూపరుల ప్రశంసలు అందుకున్నారు. విజేతలు ఏజిఎం శివరామకృష్ణ చేతుల మదుగా మెడల్స్, సర్టిఫికెట్స్, చాంపియన్ ట్రోఫిని అందుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ యు. వాణి తమ విద్యార్థులు ఇంతటి ఘనవిజయం సాధించినందుకు గర్వంగా ఉందని, ఈ విజయానికి కారణమైన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ప్రావీణ్యం సంపాదించాలని ఆకాంక్షించారు. శ్రీ చైతన్య యాజమాన్యం విజయం సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



## అల్లరించిన వారంతాపూ సంస్కృతిక కార్యక్రమలు

మాదాపూర్ వార్త మిర్రర్ :మాదాపూర్ లో నిశిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం సుముఖశ్రీ కళా కుటీర బెంగళూరు నుండి విచ్చేసిన కళాకారులూ శ్రీమతి అశ్విని సుకీర్తి బృందం భరతనాట్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. తం తం తం మూషిక వాహన, రరావేణు,సరసిజాక్షులు, దరు వర్ణం, శ్రీరాజరాజేశ్వరీ, జావళి, చంద్రచూడా, నవరస రామాయణ మొదలైన అంశాలను గురువు శ్రీమతి అశ్విని సుకీర్తి, స్వాతి, పూజిత, రక్షిత, మోనికా, సుదీప్తి, వర్ష, కీర్తన, వైభవి లు చక్కని ప్రదర్శన ఇచ్చి అలరించారు.



## రథ యాత్ర కరపత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు కుంభం,వేముల

భువనగిరి, ఫిబ్రవరి23(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇన్చార్జి ఉప్పల వెంకటేష్ ):

యాదాద్రి భువనగిరి జిల్లాయాదగిరిగుట్ట ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి 31 వ అఖండ జ్యోతియాత్ర రథ యాత్ర కర పత్రిక పక్కీర్ కొండల్ రెడ్డి భువనగిరి జ్యోతి యాత్ర అధ్యక్షుల ఆధ్వర్యంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం చేతుల మీదుగా వివేరా హొటల్ హాల్ నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖండ జ్యోతి యాత్రకు అధ్యక్షులు కొండల్ రెడ్డి మాట్లాడుతూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కోరారు.ఈ కార్యక్రమంలో శెట్టి బాలయ్య యాదవ్ రథయాత్ర ఉపాధ్యక్షులు, దేవరకొండ నరసింహాచారి రథయాత్ర ఉపాధ్యక్షులు, కరిపే నర్సింగరావు, కూచిపెట్ల సత్యనారాయణరెడ్డి, చందుపట్ల విశ్వేశ్వరరావు రథయాత్ర ప్రధాన కార్యదర్శులు, ఎస్పీ ఉపేంద్రరావు సాహకోశాధికారి, రథయాత్ర కార్యవర్గ సభ్యులు ఎలగల రాజయ్య, గోలి పింగల్ రెడ్డి, భువనగిరి పట్టణ నాయకులు, తదితరులు ప్రముఖులు పాల్గొన్నారు.

# పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయండి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు



భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 23(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్ ):

యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా క్లాసుల సందర్భంగా 1వ తేదీన సాయంత్రం పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు నిచ్చినారు. ఆదివారం సిపిఎం జిల్లా క్లాసులను, బహిరంగ సభను జయప్రదం చేయాలని పిల్లాయిపల్లి గ్రామంలో ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ సిపిఎం పార్టీ నాటి నుండి నేటి వరకు రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక, సమస్త వృత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరము ఉద్యమాలు నిర్వహిస్తు ప్రజల పక్షాన నికరంగా పోరాడుతుందని అన్నారు. పిలాయిపల్లి గ్రామంలో ఆనాడు భూస్వామ్య, ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా, రజాకార్లకు వ్యతిరేకంగా దున్నేవాడికి భూమి కావాలని, గీసేవారికి చెట్టు కావాలని, వెట్టిచాకిరి పోవాలని బక్క చిక్కిన పేదలతో బంధుకూలు పట్టించి పోరాడింది ఎర్రజెండేనని అన్నారు. నేడు పాలకుల అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై కూడా సిపిఎం అనేక సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తుందని తెలియజేశారు. సిపిఎం పార్టీ జిల్లా స్థాయి క్యాడర్ క్లాసులు పిల్లాయిపల్లిలో నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న అనేక సమస్యలపై చర్చించి ప్రజా పోరాటాలను రూపొందించబోతున్నామని, ప్రధానంగా విద్య, వైద్యం, ఉపాధితోపాటు మూసీ ప్రక్షాళన కోసం, గోదావరి జలాల సాధన కోసం, ప్రాజెక్టుల పూర్తి కోసం కూడా ఈ క్లాసులలో చర్చించి పోరాటాలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ క్లాసుల సందర్భంగా నిర్వహిస్తున్న బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పాల్గొంటున్నారని ఈ సభలో గ్రామ ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి, గ్రామ నాయకులు అందెల యాదగిరి, పగిళ్ల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. మంచాల మధు సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు

# వనస్థలిపురం రేడియో కాలనీ లో ఘనంగా తపస్వి స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

### విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా విద్యా బోధన చేస్తున్న తపస్వి స్కూల్ యజమాన్యం

### వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న వనస్థలిపురం కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీనివాస్



ఎల్బీనగర్, 23 ఫిబ్రవరి:చిన్నారి విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా విద్యా బోధన చేస్తూ చిన్నారి వారి ఎదుగుదలకు కృషి చేస్తున్న తపస్వి పాఠశాల యజమాన్యం సేవలు అభినందనీయమని వనస్థలిపురం కార్పొరేటర్ రావుల వెంకటేశ్వర్ రెడ్డి, వనస్థలిపురం ఇన్స్పెక్టర్ సిహెచ్. శ్రీనివాస్ పేర్కొన్నారు. వనస్థలిపురం డివిజన్ పరిధిలోని రేడియో కాలనీలోని తపస్వి స్కూల్ వార్షికోత్సవ వేడుకలు శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు చక్కటి విద్యా బోధన చేస్తూ వారి ఎదుగుదలకు పాటుపడాలని సూచించారు. యువత తప్పుదారిన వెళ్లకుండా చిన్నారులకు సెల్ ఫోన్ లాంటి పరికరాలను దూరంగా ఉంచడానికి పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు వారి యొక్క తల్లిదండ్రులు కూడా కృషి చేయాలని సూచించారు. చిన్నతనం నుండి విద్యార్థులు ప్రయోజకులై దేశం గర్వించే వ్యక్తులుగా తయారు కావడానికి తరగతి గదులే వారికి ముఖ్య భూమిక పోషిస్తాయని చెప్పారు. విద్యార్థుల ఎదుగుదలలో ఉపాధ్యాయులతో పాటు వారి తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా చిన్నారి విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు శక్తిపీఠాల నృత్యం ఎంతగానో ఆహుతులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఎస్సై రవి నాయక్, తపస్వి పాఠశాల చైర్మన్ గౌరిగి ప్రదీప్ కుమార్, బిజెపి సీనియర్ నాయకుడు కుంట్లూరు వెంకటేష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాధవరం నరసింహారావు, వనస్థలిపురం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు చింతల రవికుమార్ గుప్తా, మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి, శక్తి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అజయ్ కుమార్ యాదవ్, రేడియో కాలనీ అధ్యక్షుడు వెంకటేష్, వాసు చౌదరి, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయతే దేశానికి శ్రీరామరక్ష

### జొన్న దుబ్బయ్య శైలజ ల షష్ఠి పూర్తి ఉద్యోగ విరమణ సందర్భంగా భగవద్గీత ప్రదానం

### ఆర్.యు.పి.పి.టి.జి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్




వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 23జాతీయతే దేశానికి శ్రీరామరక్ష అని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో రెడ్డీస్ పంక్షన్ హాలు లో జొన్న దుబ్బయ్య శైలజ స్కూలు అసిస్టెంట్ సోషల్ జాబితా పూర్ ల షష్ఠి పూర్తి, ఉద్యోగ విరమణ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా ఆదర్శ దంపతులకు ఆర్.యు.పి.పి.టి సంఘం పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించి భగవద్గీత ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ జీవితం లో వారు చేసిన సేవలు ఎనలేనివని, శేష జీవితం జాతీయ భావాలు కలిగిన ఉత్తమ దేశభక్తులను తయారు చేయడానికి వినియోగించాలని కోరారు. ఈ సృష్టి లో దేశసేవ కు మించిన సేవ మరొకటి లేదని, కర్మ భూమి పుణ్య భూమి, ధర్మ భూమి, వేద భూమి రత్న గర్భ అన్నపూర్ణ అయిన ఈ పవిత్ర మన భారత భూమిలో జన్మించడమే మహద్భాగ్యం అని, మన మాతృదేశం మనకు ఏమిచ్చిందనకుండా బతుకిచ్చి మెతుకిచ్చి మన ఆకాంక్షలకు ఆధారం చూపిన ఈ కర్మ భూమిని సంరక్షించుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.యు.పి.పి.టి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి చంద సత్యనారాయణ, జిల్లా బాధ్యులు మ్యాకల శంకరయ్య, డిటిఎఫ్ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్నం రాంరెడ్డి, నరేందర్ రెడ్డి, జిల్లా బాధ్యులు మొగిలి గంగారాజం తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయండి

### మునుగోడు నియోజకవర్గ మైనారిటీ నాయకులురహీమ్ షరీఫ్



సంస్థాన్ నారాయణపుర్, ఫిబ్రవరి 23(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్):యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపుర్ మండలం రాచకొండ గుట్టలల్లో హజరత్ గాలిబ్ షహీద్ దర్గా ఉర్సు ఉత్సవాలు నేటి నుండి ప్రారంభం కానుంది..సోమవారం 24 తేదిన సాయంత్రం 4 గంటల కు సంస్థాన్ నారాయణపుర్ మండలంలోని స్థానిక చిన్న మజీద్ నుండి గంధం (చందల్) ఊరేగింపుతో హజ్రత్ గాలిబ్ షహీద్ దర్గా వద్దకి తీసుకువెళ్లి బాబా కి సమర్పించడం జరుగుతుంది ...కావున ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరవుతున్నారు ..కావున ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత,బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల కృష్ణారెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పల్లె రవి కుమార్,పాల్వాయి స్రవంతి, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ,సిపిఎం జిల్లా కార్యదర్శి మహ్మద్ జహంగీర్ , ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎస్సై జగన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, ముద్దంగుల నరసింహ, రాపర్తి సురేష్ గౌడ్, కత్తుల లక్ష్మయ్య, జక్కల ఐలయ్య యాదవ్, ఏర్పుల సుదర్శన్, వాంకుడోత్ బుజ్జి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కరెంటోత్ శీను, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్, బిక్షపతి నాయక్, కుక్కల నరసింహ, మాజీ సర్పంచ్ దోనూరి జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ సికిల మెట్ల శ్రీహరి, మాజీ జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్, మునగాల రమణారెడ్డి, ఒట్టి కోటి శేఖర్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సుర్వీరాజు గౌడ్, మాజీ ఎంపీటీసీ బచ్చనగొని గాలయ్య, కుమ్మరక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చిలువేరు అంజయ్య, గుత్త శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, ఎండి అక్బర్, ఆశమ్ ఫారుకి, ఫయాజ్ అలీ, అడ్డు, గౌసుద్దీన్ కురేసి, నయీమ్ షరీఫ్, కలిప్, జానీ బాయ్, బాబా షరీఫ్, రహీమ్ షరీఫ్, కో ఆప్షన్ మెంబర్ లు,అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు గ్రామ యువకులు పత్రిక విలేకరులు, అందరూ కుల మతాలకు అతీతంగా చిన్న పెద్ద అందరు హాజరై ఇట్టి గంధం ఊరేగింపును విజయవంతం చేయవలసిందిగా మనవి.. ఎండీ రహీం షరీఫ్ మైనారిటీ నాయకులు మునుగోడు నియోజకవర్గం



# వనస్థలిపురం టూ వీలర్స్ మెకానిక్,

### ఆటోమొబైల్స్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి

### ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హామీ



ఎల్బీనగర్, 23 ఫిబ్రవరి వనస్థలిపురం టు వీలర్ మెకానిక్ మరియు ఆటోమొబైల్ అసోసియేషన్ వారి ఆత్మీయ సమావేశం చింతలకుంట లోని ఒక ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా గత కొన్ని రోజుల క్రితం నరేష్ అనే వ్యక్తి మరణించిన నేపథ్యంలో అసోసియేషన్ సభ్యులు అందరు కలిసి దాదాపు రెండు లక్షల రూపాయలు వారి యొక్క కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కోసం కొంత స్థలం కేటాయించలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని కోరారు. హెచ్.బి.సీ.ఎల్.కంపెనీ వారు బి.ఏ.సిక్స్ ట్రెయినింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మీ యొక్క సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మీకు స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఇంకా ఏమి అయిన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ లచ్చిరెడ్డి, వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్, అసోసియేషన్ సభ్యులు అరవింద్ రెడ్డి, మెయిన్,నరేందర్ రెడ్డి,ప్రసాద్, ముఖ్య సలహాదారులు దామోదర్ గౌడ్, అజయ్, నర్సింహా యాదవ్, షేక్ షరీఫ్,హెచ్.బి.సీ.ఎల్.కంపెనీ సభ్యులు సురేష్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# రెయిన్‌బో ది గ్లోబల్ స్కూల్ ( సీబీఎస్ఈ)లో ఉచిత నేత్ర పరీక్షా శిబిరం

ఎల్బీనగర్, 23 ఫిబ్రవరి:రెయిన్‌బో ది గ్లోబల్ ( సీబీఎస్ఈ) స్కూల్ లో ఆదివారం ఉచిత నేత్ర పరీక్షా శిబిరం నిర్వహించారు. శిబిరం పాఠశాల చైర్మన్ ఎం.ఎం. షరీఫ్ ఆధ్వర్యంలో హెడ్ ఆఫీస్ సభ్యులు మూర్తి, ఇమ్రాన్, ప్రసన్న, నలిని, పాఠశాల ప్రిన్సిపాల్ హన్నా బెట్టి నేతృత్వంలో ఏర్పాటు చేశారు. విద్యార్థులకు, స్థానిక ప్రజలకు నేత్ర ఆరోగ్యంపై అవగాహన కల్పించి కంటి సంరక్షణను ప్రోత్సహించడం ఈ శిబిరం ఉద్దేశమని చెప్పారు. శిబిరంలో ఇండియన్ ఆప్టికల్స్ నిపుణులు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి పరీక్షలు అందించడంతో పాటు మూలభూత నేత్ర సంరక్షణ సలహాలు కూడా ఈ సందర్భంగా రోగులకు వివరించారు. బాలల ఆరోగ్యం మరియు సంక్షేమం పట్ల దృఢమైన కట్టు బాటుతో రెయిన్‌బో ది గ్లోబల్ స్కూల్ భవిష్యత్తులో ఇలాంటి ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం కొనసాగిస్తుందని చైర్మన్ షరీఫ్ వెల్లడించారు. స్వచ్ఛమైన దృష్టి మా ప్రాధాన్యత అనిరెయిన్‌బో ది గ్లోబల్ స్కూల్ చైర్మన్ షరీఫ్ చెప్పారు.



# గంగాదేవి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 23

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల రేగుంట వంతెన సమీపంలో గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహాయంతో గంగాదేవి ఆలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.. పండితులు రమేష్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు.. అనంతరం దాతలను శాలువాలతో సన్మానించి అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సేవా సమితి అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, యువకులు, నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు..




# మున్నూరు కాపు నిరసన దీక్షకు మద్దతు తెలిపిన లాలాపేట్ మున్నూరు కాపు నాయకులు గర్షమోహన్

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ ఫిబ్రవరి 23 :ఎ మున్నూరు కాపు నిరసన దీక్షకు లాలాపేట్ మున్నూకు కాపులు సంగీభావం తెలిపారు. మున్నూరుకావు రాష్ట్ర సంఘాల ఆధ్వర్యములో ఇందిరాపార్కు వద్ద చేపట్టిన నిరసన దీక్ష కార్యక్రమానికి లాలాపేట్ నుంచి పలువురు మున్నూరు కావులు తరలివెళ్లి సంఘీభావం తెలిపారు. మున్నూరుకాపు కులాన్ని కుల గణనలో తక్కువగా చేసినందుకు, కార్పొరేషన్ ఏర్పాటుకు రూ. 2 వేల కోట్ల బడ్జెట్ ను కేటాయించాలని, ప్రభుత్వానికి చేమాండ్ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్.డి.ఎఫ్. రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల రవి పటేల్, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిబాబా, గర్ష మోహన్, పార్వతి పర మేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




# చందన హాస్పిటల్ ఆధ్వర్యంలో వైదేహి నగర్ లో ఉచిత వైద్య శిబిరం

### - వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్, 23 ఫిబ్రవరి:బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని వైదేహి నగర్ చందన హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఎల్.బి.నగర్ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి , మాన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి ,బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని, హాస్పిటల్ వచ్చే రోగులకు మెరుగైన వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. కాలనీలో నుండి వచ్చిన వివిధ ప్రజలకు షుగర్, బి.పీ. పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పీజులు కూడా నామమాత్రంగా తీసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చందన, డాక్టర్ మురళి,మేనేజర్ కిరణ్ నాయకులు ముద్దగోని సతీష్ గౌడ్, జెక్కిడి రవీరెడ్డి, కాలనీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, పొగుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మల్క కొమురయ్య గెలుపు ఖాయం




మందమర్రి ఫిబ్రవరి 23: వార్త మిర్రర్ ప్రతినిధి

ఉమ్మడి మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేస్తున్న బిజెపి బలపరిచిన అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపు ఖాయమని పలువురు ఉపాధ్యాయులు ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలో మండలంలో పలువురు ఉపాధ్యాయులు గత వారం రోజులుగా మల్క కొమురయ్యను గెలిపించాలని కోరుతూ విస్తృతంగా ప్రచారం చేపడుతున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా బిజెపి బలపరిచిన మల్క కోమురయ్యను గెలిపించడం ద్వారా ఉపాధ్యాయుల సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయన్నారు. ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంతోపాటు పెండింగ్ సమస్యలను పరిష్కరించడం బిజెపితోనే సాధ్యమని వారు స్పష్టం చేశారు. ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి మల్క కొమురయ్యకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి శాసనమండలికి పంపించాలని తద్వారా ఉపాధ్యాయుల గొంతును మండలి లో వినిపించి వారి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తారని వారన్నారు.అంతే కాకుండా సిపిఎస్ రద్దు చేయడంతో పాటు పాత పెన్షన్ విధానం అమలుకు కృషి చేస్తారన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కొమురయ్య కు మద్దతిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

మందమర్రి ఫిబ్రవరి 23: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని పాత బస్టాండ్ జాతీయ రహదారి ఫ్లైఓవర్ వంతెనపై జరిగిన ప్రమాదంలో యువకుడు షేక్ జిలానీ (30) అక్కడికక్కడే మృతి చెందిన ఘటన పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని యాపల్ ఏరియా కు చెందిన మృతుడు తన సోదరునితో కలిసి పని నిమిత్తం మంచిర్యాలకు వెళ్ళి తిరిగి బెల్లంపల్లి లోని బంధువుల ఇంటికి వెళ్తుండగా పట్టణంలోని పాత బస్టాండ్ జాతీయ రహదారి ఫ్లైఓవర్ వంతెనపై బైక్ అదుపు తప్పి డివైడర్ ను డీ కొట్టడంతో బైక్ నడుపుతున్న మృతుడు అక్కడికక్కడే మృతి చెందగా వెనుకాల కూర్చున్న మృతుని సోదరుడు షేక్ మగ్దూం తీవ్ర గాయాలయ్యాయి.మృతుడు కేకే ఓసిపిలో లారీ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై రాజశేఖర్ తెలిపారు.




## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

### -బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్

మందమర్రి ఫిబ్రవరి 23: వార్త మిర్రర్ ప్రతినిధి

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని, శరీర దారుఢ్యంతో పాటు మానసికల్లాసానికి క్రీడలు దోహదపడతాయని బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు. పట్టణంలోని వెంకటేశ్వర ఆలయం సమీపంలోని సింగరేణి సిఐఎస్ఎఫ్ బ్యారక్ లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కరాటే పోటీలను ఆయన ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తు ఎదుగుదలకు క్రీడలు ముఖ్యమని తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడలలో ప్రోత్సహించాలని కోరారు. క్రీడల ద్వారా శారరీకంగా, మానసికంగా దృఢత్వంగా ఉంటారన్నారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రతి పాఠశాలలో కరాటేను తప్పనిసరి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో వివిధ జిల్లాల నుండి సుమారు 400 మంది క్రీడాకారులు పాల్గొనగా పోటీలలో గెలిచిన వారికి ఆయన బహుమతులు, మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రంగు శ్రీనివాస్, మాయ రమేష్, బిజెపి నాయకులు ధార రవి సాగర్ దంపతులు, రజనీష్ జైన్, అక్కల రమేష్, దుర్గం అశోక్, డివి దీక్షితులు, సప్పిడి నరేష్, కరాటే మాస్టర్లు హరికృష్ణ, భూమయ్య,తోట రమేష్ రాజా, సంతోష్, పోచంపల్లి వెంకటేష్, లు పాల్గొన్నారు.



## విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

### -సింగరేణి మహిళా డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ హీరాలాల్ ఉపాధ్యాయ

మందమర్రి ఫిబ్రవరి 23: వార్త మిర్రర్ ప్రతినిధి

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సింగరేణి మహిళా డిగ్రీ పీజీ కళాశాల కరస్పాండెంట్ హీరోలాల్ ఉపాధ్యాయ కోరారు. మండలంలోని అందుగులపేట సింగరేణి బాలికల జూనియర్ మహిళా డిగ్రీ పీజీ కళాశాల ఫేర్ వెల్ పార్టీ కి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. త్వరలో జరగనున్న ఇంటర్ డిగ్రీ పీజీ పరీక్షలలో కళాశాల విద్యార్థులు పట్టుదలతో చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.రాబోయే పరీక్షలకు విద్యార్థి నులు సర్వం సన్నద్ధమై మంచి మార్కులు సాధించి కళాశాల పేరు ప్రఖ్యాతలు నిల బెట్టాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినిలు ప్రదర్శించిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు

# మూల నివాసి బహుజన సమాజ్ జూడో యాత్రను విజయవంతం చేయండి

### బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య

మిర్యాలగూడ, ఫిబ్రవరి 23 :-( వార్త మిర్రర్)

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై భారత్ ముక్తి మోర్చా జాతీయ అధ్యక్షులు వామన్ మేశ్రాం ఆదేశాల పిలుపు మేరకు 2025 ఏప్రిల్ 9న,జైల్ భరోసా ఆందోళన కార్యక్రమంను దేశంలోని 500 లకు పైగా గల భారత్ ముక్తి మోర్చా కార్యాలయం ముందు ధర్నా ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించాలని అలాగే 2025 జూలై 1న,దేశవ్యాప్తంగా 31 రాష్ట్రాలలో భారత్ ముక్తి మోర్చా,రాష్ట్రీయ పిచ్చాడ వర్గ్ మోర్చా, బహుజన క్రాంతి మోర్చా,రాష్ట్రీయ పరివర్తన్ మోర్చా ఉమ్మడి సంఘాల ఆధ్వర్యంలో భారత్ బందును విజయవంతంగా నిర్వహించాలనే ఆదేశాల ద్వారా తెలంగాణ రాష్ట్రం నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ పట్టణం అమరవీరుల స్థూపం వద్ద ఆదివారం కరపత్రంను బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య ఆధ్వర్యంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ వర్గాల సంఘం నాయకులతోపాటుగా ప్రజలతో ఆవిష్కరించడం జరిగింది. అనంతరం వారు మీడియా ముఖంగా మాట్లాడుతూ ప్రస్తుత కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల పట్ల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై తీవ్రంగా వ్యతిరేకిస్తూ పలు అంశాలను వివరించడం జరిగింది. వాటిల్లో దేశవ్యాప్తంగా ఎన్నికల విధానం ఈవీఎం పద్ధతి ద్వారా ఓటింగ్ నిర్వహించడం వల్ల అనేక అవకతవకలు జరుగుతున్నాయని దాని మూలంగా రాజ్యాధికారం అసమర్థుల చేతుల్లోకి పోతున్నదని దాని మూలంగా బహుజనుల అసమానతలకు కారణమవుతున్నాయని ఈ అంశాలను పరిశీలించి జాతీయ ఎన్నికల కమిషన్ వెంటనే ఈవీఎంల ఓటింగ్ పద్ధతి ద్వారా కాకుండా పాత పద్ధతి బ్యాలెట్ ఓటింగ్ పద్ధతి ద్వారా



ఎన్నికల నిర్వహించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వజ్రగిరి అంజయ్య, బహుజన ముక్తి పార్టీ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడు మోషన్, తెలంగాణ రాష్ట్ర కమ్మరి సంఘం అధ్యక్షుడు వీరాపురి రామకృష్ణ, మిర్యాలగూడ నియోజకవర్గం కుమ్మరి సంఘం అధ్యక్షుడు మల్లికంటి వెంకటయ్య, తెలంగాణ బీసీ రాజ్యాధికార సమితి కార్యదర్శి మరియు బీసీ జేఏసి కో- కన్వీనర్ దాసరాజు జయరాజు, టిడిపి నల్లగొండ జిల్లా ఎస్సీ సెల్ మాజీ ప్రధాన కార్యదర్శి చిట్యాల సైదయ్య,రజక సంఘం సభ్యులు సుధాకర్ తోపాటుగా తదితరులు పాల్గొనడం జరిగింది.

## నల్లగొండ జిల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడుగా జగన్ నాయక్



మిర్యాలగూడ , ఫిబ్రవరి 23:- (వార్త మిర్రర్) ఈనెల 19, 20న జరిగిన ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా 45వ మహాసభలో ఆఫీస్ భేరర్స్ గా 10 మంది, జిల్లా కమిటీ సభ్యులుగా 18 మందితో నూతన జిల్లా కమిటీ ఎన్నుకున్నారు. మిర్యాలగూడ డివిజన్ నుండి విద్యార్థి ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ మారుమూల రాఘవపురం గ్రామం నుండి వచ్చి విద్యా రంగ సమస్యలు పరిష్కారం కోరకై మిర్యాలగూడ టౌన్ కార్యదర్శిగా మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడుగా ఇప్పుడు నల్గొండ జిల్లా కమిటీ సభ్యుడుగా నల్గొండ జిల్లా ఉద్యమాలను ఉదృతం చేయడానికి, ప్రజాతంత్ర బాధ్యులు నమ్మకంతో బాధ్యతలు అప్పగించడం సంతోషకరమనీ ముదావత్ జగన్నాయక్ అన్నారు. అదేవిధంగా మిర్యాలగూడ ప్రాంతం నుండి జిల్లా కమిటీ సభ్యులుగా వీరన్న, సంపత్ నుమాన్ ప్రసన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు విద్యారంగా సమస్యలు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ 8000 కోట్ల పైచిలుకు రూపాయలు విడుదల చేయాలని, అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వసతి కల్పించి వారి ఆకలి తీర్చాలని అదేవిధంగా హాస్టల్ లో ఉన్నటువంటి విద్యార్థులు ఉడికే ఉడకని అన్నం, సాంబార్ తో రోజులు గడుస్తున్న పరిస్థితి కనిపిస్తుందని తక్షణమే వీటన్నిటి సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమాల నిర్వహిస్తామని అన్నారు



## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపుర్, ఫిబ్రవరి 23(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇన్చార్జ్ ఉప్పల వెంకటేష్):

యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్,ఎల్ఐసి ఏజెంట్, ప్రముఖ వ్యాపారవేత్త చిలువేరు వీరేశం కుమార్తె నిశ్చితార్థ వేడుకలు వనస్థలిపురం శ్రీ కన్వెన్షన్ హాల్ లో వారి నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వట్టి కోటి శేఖర్, ఎన్టీవీ రిపోర్టర్ పాలకూర యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 26న సోమనాథ క్షేత్రంలో మహా శివరాత్రి వేడుకలు

### - హాజరు కావాలని ఎంపీ ఈటల రాజేందర్ కు ఆహ్వాన పత్రానికి అందజేసిన నిర్వాహకులు

ఎల్బీనగర్ 23 ఫిబ్రవరి: బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సోమనాథ క్షేత్రంలో ఈ నెల 26న మహా శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శివరాత్రి వేడుకలకు హాజరుకావాలని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు రాజేందర్ కు ఆదివారం ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్ర యాదవ్, వెంకటరమణ, అజయ్ లు పాల్గొన్నారు.



## అనిత -హరిబాబు కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

భువనగిరి మండలం నందనం గ్రామంలో వైయస్సార్ గార్డెన్స్ లో ఎర్ర అనిత- హరిబాబు గారి కుమార్తె వివాహ మహోత్సవంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించిన, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, హనుమాపురం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క అశోక్ యాదవ్,

## ఫిబ్రవరి 25 న రాష్ట్ర హైకోర్టు ప్రాంగణంలో తమ సమస్యల పరిష్కారం కోసం అన్ని బార్ అసోసిసోషన్ సభ్యులు, న్యాయవాదులు తమ ఐక్యతను చాటాలి

### జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గులగారి కృష్ణ పిలుపు



ఎల్బీనగర్,23 ఫిబ్రవరి:

ఫిబ్రవరి 25 న తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రాంగణంలో రాష్ట్రం లో నెలకొని ఉన్న అన్ని బార్ అసోసియేషన్ల కార్యవర్గ సభ్యులు మరియు న్యాయవాధులు హజరై తమ ఐక్యత చాటాలని రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గులగారి కృష్ణ పిలుపునిచ్చారు.ఫిబ్రవరి 19 వ తేదీన ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ పైన రిట్ పిటిషన్ను డబ్ల్యూ పి నెంబర్ 5149/2025 దాఖలు చేసింది. బార్ అసోసియేషన్ల బై లాస్ ప్రకారం రెండు సంవత్సరాల కాలపరిమితికి ఎన్నికలు నిర్వహించుకునే ప్రక్రియకు తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ జోక్యం చేసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. జిస్టిస్ బంగారం విజయసేన్ రెడ్డి ధర్మాసనం విచారణ జరిపి బార్ కౌన్సిల్ వారిని ఈనెల 25 నాడు తమ సమాదానం కౌంటర్ దాఖలు చేయమని ఆదేశించిందని ఆయన చెప్పారు. కాబట్టి ఫిబ్రవరి 25 న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న బార్ అసోసియేషన్ల కార్యవర్గ సభ్యులు మరియు న్యాయవాదులందరూ హైకోర్టుకు హాజరై తమ ఐక్యత చాటాలని రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గులగారి కృష్ణ పిలుపు నిచ్చారు.



## తవక్కాల్ హెూటల్ ను ప్రారంభోత్సవం చేసిన కార్పొరేటర్ హమీద్ పటేల్

కొండాపూర్ వార్త మిర్రర్ : కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ ఏ బ్లాకులో నూతనంగా ఏర్పాటు చేసిన తవక్కాల్ హెూటల్ ను ముఖ్య అతిథిగా కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా తవక్కాల్ హెూటల్ యాజమాన్యం షేక్ రియాజ్, మొహ్మద్ అజార్ లకు శుభాభినందనలు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా షేక్ ఇమామ్, అబ్దుల్ వసీం, షేక్ ఇలియాజ్, మొహ్మద్ అజాగర్, మొహ్మద్ ఫెరోజ్, మొహ్మద్ పాషా, ఇస్మాయిల్, అబ్దుల్ అహద్ తదితరులు పాల్గొన్నారు.



## కీ,శే గంట నరసమ్మ మనువల్ల అపురూప కలయిక.! శుభకార్యంలో కలుసుకొని ఆనందపడ్డవేల

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

నిత్యం ఉరుకులు పరుగుల జీవితంలో బంధాలు బంధుత్వాలు గుర్తున్న, బతుకు దేరురువుకై ,కుటుంబ బాధ్యత కై నిత్యం నగరంలో గ్రామాల్లో జీవిస్తున్న, మన కుటుంబం సభ్యులం అందరూ కలవడం కష్టంగా ఉన్న ఈ రోజుల్లో, అడ్వకేట్ గా ఆలేటి యాదగిరి సాగర్, సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా మొగిలి లక్ష్మణ్ సాగర్, పోలీస్ గా గంట శివకుమార్, సాగర్, రియాల్టర్ గా కల్లెట్ల నర్సింగ్ సాగర్, రీబార్టన్ బిజినెస్ లో మొగిలి జంగయ్య సాగర్, కన్స్ట్రక్షన్ బిల్డర్ గా గంట రాములు సాగర్, స్క్రీన్ ప్రింటింగ్ ప్రెస్ లో హరిదాస్ సాగర్, ఉద్యోగరీత్యా గంట శ్రీను సాగర్, గంట నవీన్ సాగర్, వ్యవసాయంలో బోడపాడు శ్రీను సాగర్, బిల్డింగ్ కన్స్ట్రక్షన్ లో నేర్లకంటి రాజు, నేర్లకంటి శంకర్, నేర్లకంటి కుమార్, సాగర్, ఇలా అనేక కారణాలతో, ఉద్యోగరీత్యా, వ్యాపారాలతో బిజీగా ఉండే గంట నరసమ్మ మనువల్లు, మర్రిగూడ మండలంలో ఒక శుభకార్యంలో కలుసుకొని ఆనందపడ్డారు, పలకరించుకొని టీ, కాఫీలు తాగుతూ మంచి, చెడుల గురించి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పుడు ఫోన్లో మాట్లాడుకోవడమే తప్ప ఇలా అందరం కలవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు,



## డి.డి.కాలని నారాయణ హైస్కూల్లో ఆకట్టుకున్న సైన్స్‌ఫెయిర్

సికింద్రాబాద్,వార్త మిర్రర్, ఫిబ్రవరి 23....అంబర్ పేట్ :డి.డి.కాలని నారాయణ హైస్కూల్లో నిర్వహించిన అకడమిక్ ఫేయిర్ విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా విధ్యార్థులు వారి సృనాత్మకతకు అద్దం పట్టేలా వివిధ అంశాల్లో ప్రయోగాలను ప్రదర్శించారు. వారు తమారు చేసిన ఎగ్సిబిట్స్ ద్వారా రాబోయే తరాలకు కావలసిన కనీస అవసరాలు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్దిని వాటి అవసరాలను కళ్ళకు కట్టేలా తల్లిదండ్రులను, అతిథులను అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ సాజియా, నాగరాజు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వైద్య ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి ఎం గోపాల్ రెడ్డి, ఏటీఎం బాలపరమేశ్వర రావు, ప్రిన్సిపాల్ సవిత, కో ఆర్డినేటర్లు, ఆజాద్, భవాని, నూర్ జహాన్, ఏ.వో. మల్లికార్జున్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## బౌద్ధనగర్ డివిజన్‌లో పాదయాత్ర నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 23..... సికింద్రాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం బౌద్ధ నగర్ డివిజన్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర ఎల్ నారాయణ నగర్, అశోక్ నగర్, సంజీవపురం, అంబర్ నగర్ లో పర్యటించి నీటి సమస్య, డ్రైనేజ్ సమస్య, స్ట్రీట్ లైట్ సమస్యలను, బస్తీ వాసులను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ఆదం సంతోష్ కుమార్. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ వైస్ ప్రెసిడెంట్ ఆదం సృజన్ కుమార్, డివిజన్ అధ్యక్షులు అనిల్ కుమార్, షకీల్ ఖాన్, అమర్నాథ్ వైదుద్దీన్ బబ్లు శ్రీకాంత్, హుస్సేన్, మద్దుమ్ అలిం సతీష్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## అనిత -హరిబాబు కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : భువనగిరి మండలం నందనం గ్రామంలో వైయస్సార్ గార్డెన్స్ లో ఎర్ర అనిత- హరిబాబు గారి కుమార్తె వివాహ మహోత్సవంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించిన, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, హనుమాపురం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క అశోక్ యాదవ్,



## ఈనెల 26న సోమనాథక్షేత్రంలో మహాశివరాత్రి వేడుకలు

### హాజరు కావాలని ఎంపీ ఈటల రాజేందర్‌కు ఆహ్వాన పత్రానికి అందజేసిన నిర్వాహకులు

ఎల్బీనగర్ 23 ఫిబ్రవరి: బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సోమనాధ క్షేత్రంలో ఈ నెల 26న మహా శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శివరాత్రి వేడుకలకు హాజరుకావాలని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు రాజేందర్ కు ఆదివారం ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్ర యాదవ్, వెంకటరమణ, అజయ్ లు పాల్గొన్నారు.

## కీ,శే గంట నరసమ్మ మనువల్ల అపురూప కలయిక.! శుభకార్యంలో కలుసుకొని ఆనందపడ్డవేల.!



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : నిత్యం ఉరుకులు పరుగుల జీవితంలో బంధాలు బంధుత్వాలు గుర్తున్న, బతుకు దేరురువుకై ,కుటుంబ బాధ్యత కై నిత్యం నగరంలో గ్రామాల్లో జీవిస్తున్న, మన కుటుంబం సభ్యులం అందరూ కలవడం కష్టంగా ఉన్న ఈ రోజుల్లో, అడ్వకేట్ గా ఆలేటి యాదగిరి సాగర్, సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా మొగిలి లక్ష్మణ్ సాగర్, పోలీస్ గా గంట శివకుమార్, సాగర్, రియాల్టర్ గా కల్లెట్ల నర్సింగ్ సాగర్, రీబార్టన్ బిజినెస్ లో మొగిలి జంగయ్య సాగర్, కన్స్ట్రక్షన్ బిల్డర్ గా గంట రాములు సాగర్, స్క్రీన్ ప్రింటింగ్ ప్రెస్ లో హరిదాస్ సాగర్, ఉద్యోగరీత్యా గంట శ్రీను సాగర్, గంట నవీన్ సాగర్, వ్యవసాయంలో బోడపాడు శ్రీను సాగర్, బిల్డింగ్ కన్స్ట్రక్షన్ లో నేర్లకంటి రాజు, నేర్లకంటి శంకర్, నేర్లకంటి కుమార్, సాగర్, ఇలా అనేక కారణాలతో, ఉద్యోగరీత్యా, వ్యాపారాలతో బిజీగా ఉండే గంట నరసమ్మ మనువల్లు, మర్రిగూడ మండలంలో ఒక శుభకార్యంలో కలుసుకొని ఆనందపడ్డారు, పలకరించుకొని టీ, కాఫీలు తాగుతూ మంచి, చెడుల గురించి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పుడు ఫోన్లో మాట్లాడుకోవడమే తప్ప ఇలా అందరం కలవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు,



## తవక్కాల్ హొటల్‌ను ప్రారంభోత్సవం చేసిన కార్పొరేటర్ హమీద్ పటేల్

కొండాపూర్ వార్త మిర్రర్ : కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ ఏ బ్లాకులో నూతనంగా ఏర్పాటు చేసిన తవక్కాల్ హొటల్ ను ముఖ్య అతిథిగా కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా తవక్కాల్ హొటల్ యాజమాన్యం షేక్ రియాజ్, మొహ్మద్ అజార్ లకు శుభాభినందనలు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా షేక్ ఇమామ్, అబ్దుల్ వసీం, షేక్ ఇలియాజ్, మొహ్మద్ అజాగర్, మొహ్మద్ ఫెరోజ్, మొహ్మద్ పాషా, ఇస్మాయిల్, అబ్దుల్ అహద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంకా బయటపడని 8 మంది

నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద శ్రీశైలం ఎడమ గట్టు కాలువ టన్నెల్ పనుల్లో నిన్న ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. టన్నెల్ లోని 14వ కిలోమీటరు వద్ద పైకప్పు కూలిపోవడంతో 8 మంది చిక్కుకుపోయారు. వారిలో ఇద్దరు ఇంజినీర్లు, ఇద్దరు మెషీన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు ఉండగా... వారిని కాపాడేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ సాయంత్రానికి కూడా, టన్నెల్ లో వారి పరిస్థితి ఏమిటన్నది తెలియరాలేదు. వారు సజీవంగానే ఉన్నారా? అనే సందేహాలు కూడా వెలువడుతున్నాయి. కాగా, టన్నెల్ లో 14వ కిలోమీటరు వద్ద 100 మీటర్ల మేర భారీగా బురద ఉన్నట్టు గుర్తించారు. టన్నెల్ లో బురదను దాటి వెళ్లేందుకు సహాయక బృందాలు ప్రయత్నిస్తున్నాయి. ఫిషింగ్ బోటు, టైర్లు, చెక్కబల్లలు వేసి... వాటి మీదుగా బురదను దాటి వెళ్లేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. 100 మీటర్ల మేర ఉన్న బురదను దాటి వెళితేనే ప్రమాద స్థలికి చేరుకుంటారు. ఇప్పటివరకు సొరంగ మార్గంలో 13.5వ కిలోమీటరు వరకు రెస్క్యూ టీమ్ లు వెళ్లగలిగాయి. మరో అర కిలోమీటరు వెళ్లేందుకు మట్టి, నీరు, బురద అడ్డంకిగా మారాయి.

### ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలు... సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్ : నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలోని శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) టన్నెల్‌లో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న మంత్రులు, ఉన్నతాధికారులతో మాట్లాడారు. సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను కాపాడేందుకు రెండోరోజు నిర్విరామంగా కొనసాగిన సహాయక చర్యలను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు దగ్గరుండీ పర్యవేక్షించారు. ఇండియన్ ఆర్మీతో పాటు ఇండియన్ నేవీ కూడా రంగంలోకి దిగాయి. ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ ఏజెన్సీలు



సంయుక్తంగా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. కార్మికులను రక్షించేందుకు అన్ని విధాలా ప్రయత్నాలు కొనసాగించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. వాటర్ ఫ్లోటింగ్ సహాయక చర్యలకు ఆటంకంగా మారిందని, నిరంతరం నీటిని బయటకు తోడేయటంతో పాటు సొరంగంలోనికి ఆక్సిజన్ అందించే ఏర్పాట్లు చేసినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. టన్నెల్‌లో కూలిన మట్టి దిబ్బలను తొలగించి ప్రమాదం జరిగిన చోటికి చేరుకునే ప్రత్నామ్నాయ మార్గాలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

## నేటీ ప్రజావాణి కార్యక్రమం రద్దు: జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్




వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) 23 ఫిబ్రవరి : జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం (24/02/2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్ర మాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు.



## వెంకాబ్ సంస్థ ఆధ్వర్యంలో చికెన్ మేళ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 23 : చౌటుప్పల్ పట్టణ కేంద్రం వలిగొండ రోడ్డు వద్ద వెంకాబ్, స్థానిక పౌల్ట్రీ ట్రేడర్స్ ఆధ్వర్యంలో చికెన్, ఎగ్ మేళ నిర్వహించడం జరిగింది. మున్సిపాలిటీ ప్రజలు,గ్రామాల ప్రజలు,భారీగా ప్రజలు పాల్గొన్నారు. 500 కిలోల చికెన్ ఉడికించిన,ఉడకబెట్టిన 3000 గుడ్లను ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బర్డ్ ఫ్లూ కేవలం పక్షులకు మాత్రమే వస్తుందని మనుషులకు రాదని తెలిపారు. 70 డిగ్రీల సెంటిగ్రేట్ దాటిన చికెన్ తింటే ఎలాంటి వ్యాధులు సోకవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెంకాబ్ సంస్థ తెలంగాణ ఇన్చార్జి సెంథిల్ కుమార్, స్థానిక పౌల్ట్రీ ట్రేడర్స్ యజమానులు గంగిడి ఆనంద్ రెడ్డి, ముత్యాల పాపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు...





## నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దంగుల నరసింహ ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 23(వార్త మిర్రర్ నెట్వర్క్ ఇంచార్జ్ ఉప్పల వెంకటేష్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల జనగాం గ్రామానికి చెందిన ఆమనగంటి లింగయ్య- నీలమ్మ దంపతుల కుమారుడు తిరుమలేష్ - సంతోషి దంపతుల వివాహము శ్రీశ్రీ సితార గార్డెన్, ఖర్మాంఘాట్ లో వారి నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దంగుల నరసింహ, ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వట్టి కొట్టి శేఖర్, బైకని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 24న రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల నిరసన

### టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు

### సమస్యల పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్

### నల్గొండ జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు నీలా సంజీవ్ కుమార్



దేవరకొండ ఫిబ్రవరి 23 వార్త మిర్రర్ : జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రేపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద జర్నలిస్టులు నిరసన తెలియజేస్తూ కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) నల్గొండ జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు నీల సంజీవ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో TUWJF నల్గొండ జిల్లా జర్నలిస్టులంతా పాల్గొని విజయవంతం చేయగలరని మనవి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, పెన్షన్ స్కీం, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీల ఏర్పాటు, చిన్న,మధ్య తరహా పత్రికలకు ప్రభుత్వ గుర్తింపు, జర్నలిస్టుల ప్రత్ సమీక్ష, సవరణ కమిటీ పేరుతో కాలయాపన చేస్తున్నదనీ,దీని వల్ల జర్నలిస్టులు నష్టపోతున్నారని వారు కొనియాడారు.



## ఆధ్యాత్మిక చింతనతో ప్రజలలో భక్తి భావం పెంపొందుతుంది: ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

### ఎమ్మెల్యేని కలిసిన జర్నలిస్ట్ మురళీ కృష్ణ యాదవ్ మిత్రులు

వార్త మిర్రర్, మల్కాజిగిరి : ఆధ్యాత్మిక చింతనతో ప్రజలలో భక్తి భావం నెలకొంటుందని బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. ఉత్తర ప్రదేశ్ ప్రయాగరాజులో జరుగుతున్న కుంభమేళ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ 144 సంవత్సరాలకు వచ్చిన ఈ కుంభమేళాకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ప్రాంతానికి చెందిన జర్నలిస్ట్ మిత్రులు బద్దుల మురళీకృష్ణ యాదవ్, అనంత పద్మ నాద స్వామి, కార్తీక్ సత్యనారాయణ, గట్టొజీ సాయి, సంతోష్ పాల్గొన్నారు.